## ‘కాక’ కుటుంబ లక్ష్యం సంపాదన..

# బీఆర్ఎస్ లక్ష్యం అభివృద్ధి..

- కోటపల్లి మండలంలో సమస్యలు పరిష్కరించింది బీఆర్ఎస్ సర్కారే..
- బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్


భీమారం : నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న విప్ సుమన్


కోటపల్లి : ఆలుగామ గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్

కోటపల్లి, నవంబర్ 25 : కాక కుటుంబ లక్ష్యం వేల కోట్ల సంపాదన ఐదే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యం చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి అని బీఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. కోటపల్లి మండలంలో శనివారం ప్రచారానికి శ్రీకారం చుట్టిన బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ మొదటగా జనగామ మదన పోచమ్మ ఆలయంలో పూజలు చేసి పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేతకాని, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే బోడ జనార్దన్‌తో కలిసి వెంచపల్లి నుంచి ప్రచారాన్ని ప్రారంభించారు. వెంచపల్లి, సూపాక, జనగామ, ఆలుగామ, రొయ్యలపల్లి, ఎదుల్లబంధం, పుల్లగామ, సిర్సా, లింగన్నపేట, పారుపల్లి, పిన్నారం, ఎడగట్ట, ఎసన్వాయి, సర్వాయిపేట, కోటపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ ఏండ్ల కేండ్లు చెన్నూర్ నియోజకవర్గాన్ని పాలించిన కాక కుటుంబం చెన్నూర్ అభివృద్ధికి తట్టెడు మట్టెత్తి పోయలేదన్నారు. కేంద్ర మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా, ఎంపీగా ఉన్న కాక కుటుంబానికి ధనార్జనే ధ్యేయమని, చెన్నూర్ నియోజకవర్గ ప్రజలు కేవలం ఓట్లనాడే గుర్తుకు వస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు పెద్ద పెద్ద హోదాలో పని చేసిన కాక, కాక కొడుకులు ఇక్కడి ప్రాంత ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఐదేండ్ల తన పాలనలో చెన్నూర్ నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశానని, మరోమారు ఎమ్మెల్యేగా గెలిపిస్తే చెన్నూర్ నియోజకవర్గాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా తయారు చేస్తానని చెప్పారు. కోటపల్లి మండల ప్రజల పాలన సౌలభ్యం కోసం పారుపల్లిని మండలకేంద్రం చేయడంతో పాటు చెన్నూర్‌ను రెవెన్యూ డివిజన్ చేశామని చెప్పారు. తుంతుంగ వాగు అవతల ఉన్న పది గ్రామాల ప్రజల అపరిష్కృత సమస్యను ఏడాదిలోగా పరిష్కరించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని చెప్పారు. కోటపల్లి మండలంలోని అన్ని గ్రామాలకు రోడ్లు, వాగుల పైన బ్రిడ్జిలు మంజూరయ్యాయని, అటవీ అనుమతులు లేని కారణంగా నిర్మాణాలు జాప్యం జరుగుతున్నాయని తెలిపారు. త్వరలో వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. దళితులకు మూడు ఎకరాల భూమి, గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత తమ పార్టీకే దక్కుతుందన్నారు. రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్, దళితబంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఇతర పథకాలు మరింత పకడ్బందీగా కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంత్రి సురేఖ, వైస్ ఎంపీపీ వాల శ్రీనివాస్ రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ బైస ప్రభాకర్, జడ్పీ కోఆప్షన్ సభ్యులు అజ్గర్ మొహియొద్దీన్, రైతు బంధు మండల కన్వీనర్ గుర్రం రాజన్న, పీఏసీఎస్ చైర్మన్ పెద్దపోలు సాంబాగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎరినాగుల ఓదెలు, నియోజకవర్గ కోఆర్డినేటర్ ముల్కల్ల శశిపాల్ రెడ్డి, యూత్ అధ్యక్షులు మారిశెట్టి విద్యాసాగర్ రావ్, కార్యకర్తలున్నారు.


మందమర్రి శాంతినగర్‌లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం


మందమర్రి మార్కెట్ ఏరియాలో బీఆర్ఎస్ నాయకుల ప్రచార ర్యాలీ..

### రానున్న ఐదు రోజులే కీలకం..

భీమారం, నవంబర్ 25 : రానున్న ఐదు రోజులే కీలకమని, బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై ప్రతి కార్యకర్తా వీధుల్లోకి వెళ్లి ముమ్మరంగా ప్రచారం చేయాలని చెన్నూర్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేతకాని కసూచించారు. భీమారం మండల కేంద్రంలోని ఆవుడం క్రాస్ రోడ్డు సమీపంలో ఉన్న పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, సర్పంచ్‌లకు దిశనిర్దేశం చేశా రు. గ్రామ పంచాయతీల్లో ప్రతి వార్డులో ప్రచారం ము మ్మరం చేయాలని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో నుంచి బీఆర్ఎస్ వచ్చిన పోలంపల్లి, గ్రామాలకు చెందిన పలువురి లీడర్లకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమలంలో మాజీ ఎమ్మెల్యే బోడ జనార్దన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సరోత్తంరెడ్డి, సర్పంచ్‌లు గద్దెరాంరెడ్డి, దర్శనాల రమేశ్, బీఆర్ఎస్ నాయకులు వెంకటమేస్త్రీ, వేముల శ్రీకాంత్ గౌడ్, వేముల ప్రణీత్ గౌడ్, కొత్తపోటు రాజేశ్వర్ రెడ్డి, ఆకుదారి వీరయ్య, జలంపల్లి తిరుపతి, చింతం తిరుపతి, మాజీ జడ్పీటీసీ జర్పుల రాజ్ కుమార్ నాయక్, వార్డు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ముమ్మరంగా ప్రచారం..

భీమారంలో మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ, లంబాడీతండా, బూర్గుపల్లి, పోలంపల్లి, రావి చెట్టు వాడ, కుమ్మరివాడ, బోయ గూడెం, ఆవుడం క్రాస్ రోడ్డు పలు కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు సర్కారు ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు తెలిపారు. ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ ప్రచార కార్యక్రమాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సరోత్తమరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కలగూర రాజ్‌కుమార్, సర్పంచ్‌లు గద్దెరాం రెడ్డి, దర్శనాల రమేశ్, సంతోషం భాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ జర్పుల రాజ్ కుమార్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు జలంపల్లి తిరుపతి, వేముల శ్రీకాంత్ గౌడ్, ప్రణీత్ గౌడ్ ప్రచారాలు నిర్వహించారు.

### చెన్నూర్‌లో కొనసాగుతున్న బీఆర్ఎస్ ప్రచారం

చెన్నూర్, నవంబర్ 25: చెన్నూర్ పట్టణంలో అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్‌ను భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు కమ్మల శ్రీనివాస్, వేల్పుల సుధాకర్, రేవెల్లి మహేశ్, జగన్నాథుల శ్రీను, జోడు శంకర్, దోమకొండ అనిల్, తుమ్మ రమేశ్, వేముల శారద, మేడ స్రవంతి, మున్సిపాలిటీ కో–ఆప్షన్ సభ్యుడు అయూబ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మానికరౌతు శంకర్, ఖాజాఖంరొద్దీన్, రుద్రభట్ల సంతోష్, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, జాడి తిరుపతి, నాయిని సతీశ్, ఆరీఫ్, మేడ సురేశ్‌రెడ్డి, పెండ్యాల లక్ష్మణ్, వెంకటనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

### మందమర్రి మండలంలో..

మందమర్రి రూరల్, నవంబర్ 25 : మండలంలో ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. గ్రామస్తులు, మహిళలు, యువతను కలిసి కారు గుర్తుకు ఓటేసి మన నీళ్లు మన చేళ్లలో పారించుకుందాం. మన రైతుబంధు మనమే తీసుకుందాం. రైతు కూలీలు, రైతు కుటుంబాలు అందరం రైతు బీమా అందుకుందాం, పల్లెను ప్రగతిలో వుంచుకుందాదమని తెలుపుతూ ఓటు అభ్యర్థిస్తున్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేవరనేని సంజీవరావు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామ సర్పంచ్ లు నాయకులు పాల్గొన్నారు.


చెన్నూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### మందమర్రిలో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం.

మందమర్రి, నవంబర్ 25: మందమర్రి మున్సిపాలిటీలో 20వ వార్డు శాంతినగర్, 15వ వార్డు శ్రీపతినగర్, మార్కెట్ ఏరియాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలు నిర్వహించారు. మార్కెట్, పాతబస్టాండ్, యాపల్ ఏరియాలలోని పలు కాలనీల్లో నమూనా ఈవీఎంలను వెంట తీసుకుని బీఆర్ఎస్ కారు గుర్తు బటన్‌ను చూపిస్తూ ప్రచారం చేశారు. మార్కెట్ ఏరియాలో టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్ ఇన్‌చార్జి కెంగర్ల మల్లయ్య ప్రచార ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నూర్ నియోజక వర్గంలో 60 ఏండ్లలో జరగని అభివృద్ధి ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ఆధ్వర్యంలో ఐదేండ్లలో జరిగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్‌తో సాధ్యమవుతాయని తెలిపారు. ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను బలపరచి కారు గురుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌ను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధి, సంక్షేమంలో బాగస్వాములు కావాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు, యువత, సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.

### క్యాతనపల్లిలో..


రామకృష్ణాపూర్,నవంబర్ 25 : క్యాతనపల్లి మున్సిపాలిటీలో 1వ వార్డు కౌన్సిలర్ పోగుల మల్లయ్య ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు నగర్, తారకరామా కాలనీ, 2వ వార్డులో కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ ఆధ్వర్యంలో జోడుపంపుల ఏరియా, జ్యోతినగర్, తిలక్‌నగర్, కనదుర్గా కాలనీ, 3వ వార్డు కౌన్సిలర్ కొక్కుల స్రవంతి సతీశ్ ఆధ్వర్యంలో కనకదుర్గా కాలనీ, నవభారత్ కాలనీ, ఇందిరానగర్, 4వ వార్డు కౌన్సిలర్ ఓదెలు అధ్వర్యంలో ఆర్కే4గడ్డ, శాంతినగర్, 17వ వార్డు కౌన్సిలర్ రామిడి ఉమాదేవి కుమార్ ఆధ్వర్యంలో శ్రీనివాస్‌నగర్, విద్యానగర్, భగత్ సింగ్‌నగర్, రాజీవ్‌చౌక్, విద్యానగర్, 18వ వార్డు ఎల్లబెల్లి గంటాలమ్మ మూర్తి అధ్వర్యంలో ఠాగూర్ నగర్, అశోక్‌నగర్, నవభారత్ కాలనీ, రాంనగర్, బీ జోన్ సెంటర్, 20వ వార్డు కౌన్సిలర్ లెనిన్‌నగర్, ప్రగతి కాలనీ, బీ.జోన్ సుభాష్‌నగర్, రాజీవ్‌చౌక్, నాగార్జున కాలనీ, 21వ వార్డు కౌన్సిలర్ పార్వతి విజయ ఆధ్వర్యంలో భగత్ సింగ్‌నగర్, పాత కాయగూరల మార్కెట్ ఏరియాలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగింది. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని నినదిస్తూ ప్రచారం చేశారు.

### బీఆర్ఎస్‌తోనే దళిత జాతి అభివృద్ధి..

ఎమ్మార్పీఎస్ (టీఎస్) జిల్లా ఇన్‌చార్జి మధురాజ్

చెన్నూర్, నవంబర్ 25: బీఆర్ఎస్ పార్టీతోనే దళిత జాతి అభివృద్ధి చెందుతుందని ఎమ్మార్పీఎస్ (టీఎస్) జిల్లా ఇన్‌చార్జి తగరం మధురాజ్ అన్నారు. చెన్నూర్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ ఉన్నందున జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తాము సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. దళితుల అభ్యున్నతికి అంబేద్కర్ తర్వాత అంతగా ఆలోచించే మేధావి సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ ఒక్క కేసీఆర్‌తోనే సాధ్యమౌతుందన్నారు. కాంగ్రెస్, బీజేపీలు మాదిగలను మోసం చేశాయని ఆరోపించారు. సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి దళితులంతా పూర్తి మద్దతు ఇచ్చి జరగబోయే ఎన్నికల్లో ఘన విజయానికి సహకరించాలని ఆయన కోరారు. బాల్క సుమన్‌కు దళితులంతా అండగా ఉండాలని కోరారు. ఎమ్మార్పీఎస్ (టీఎస్) నాయకులు ప్రశాంత్, సతీశ్, శ్యామ్‌సుందర్, వెంకటేశ్, రమేశ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తగరం మధురాజ్


భీమారం : బూర్గుపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


మందమర్రి రూరల్ : చిర్రకుంట గ్రామంలో..


రామకృష్ణాపూర్: 18వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు